మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## మల్లన్న జాతరలో శివారు పంచాయితీ

### కుమ్మెర, కారుకొండ గ్రామస్తుల వాగ్వివాదం



జాతర బోర్డుపై కుమ్మెర, కారుకొండ గ్రామాల పేరు పెట్టాలని గొడవకు దిగిన గ్రామస్తులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీ భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి జాతర నిర్వహణలో రెండు గ్రామాల ప్రజల మధ్య బుధవారం శివారు పంచాయితీకి దారి తీసింది. బిజినేపల్లి మండలం కారుకొండ గ్రామం, నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెర గ్రామాల సరిహద్దులో మల్లయ్య గట్టుపై వెలిసిన భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి జాతర ప్రతియేటా శివరాత్రికి ప్రారంభమవుతాయి. జాతరలో ఆలయ కమిటి చైర్మన్ తూకారాం రెడ్డి మల్లయ్య గట్టు ఎక్కే మెట్ల వద్ద కారుకొండ గ్రామ శివారులో నిర్వహించే జాతర స్థలం సమీపంలోనే ఆలయ బోర్డు పెట్టి కుమ్మెర గ్రామం పేరు రాయించారు. దేవుడు కుమ్మెర గ్రామ శివారులో ఉన్నా.. జాతర అంతా కారుకొండ గ్రామ శివారులో సాగుతుందని తమ గ్రామం పేరు కూడా బోర్డుపై పెట్టాలని, లేదంటే జాతర నిర్వహణకు అనుమతించేది లేదని కారుకొండ గ్రామస్తులు భీష్మించుకు కూర్చున్నారు. ఇరు గ్రామాల పెద్దలు బోర్డుపై ఏగ్రామం పేరు లేకుండా జాతర ప్రశాంతంగా కొనసాగించాలని గ్రామస్తులకు పెద్దలు మాజీ ఎంపీటీసీ సభ్యులు సంతోష్ రెడ్డి, మిద్దె మల్లేష్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎర్ర శ్రీనివాసుగౌడ్, నరేందర్ రెడ్డి, వెంకట్రావు, కల్లు శ్రీనివాస్ గౌడ్‌లు గ్రామస్తులకు సర్దిచెప్పి పేరు తొలగించడంతో గొడవ సద్దుమణిగింది.

### హరీష్‌రావు తప్పుడు

## ఆరోపణలు మానుకోవాలి

**తెలంగాణలో బిజెపి పార్టీ ఎప్పుడు అధికారంలోకి రాదు**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లేల చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మాజీ మంత్రి హరీష్ రావు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థి ఎన్నికల వ్యయంపైన అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ఎంపీ ఎన్నికకు 95 లక్షలు ఖర్చు పెట్టాలే, శాసనసభ ఎన్నికకు 40 లక్షలు ఖర్చు పెట్టాలే, జెడ్పిటిసి ఎన్నికకు లక్ష 60 వేలు ఖర్చు పెట్టాలే, ఎంపీటీసీకి 80వేలు ఖర్చు పెట్టాలే, సర్పంచ్ ఎన్నికకు ఐదు నుంచి ఆరు వేలు ఉన్న ఓటర్ల గ్రామానికి రెండున్నర లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాలని నియమాలు ఉన్నాయని,ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎలాంటి వ్యయ పరిమితి లేదని తెలుసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎంత ఖర్చు పెట్టారో అందరికీ తెలుసని, అది మరిచి ఈ రోజు విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డితో నాకు డబ్బులు వస్తున్నాయని ఆరోపణలు సరికావని ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలని అన్నారు. బిజెపి నాయకులు నారాయణ ప్రెస్ మీట్ పెట్టి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే వర్గంగా ,చిన్నారెడ్డి వర్గంగా ఏర్పడి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేయడం తగదు అని హెచ్చరించారు. మార్చి 2న సీఎం రేవంత్ రెడ్డి రాకతో వనపర్తి నియోజకవర్గంలో వెయ్యికోట్ల పనులకు ఎమ్మెల్యే, ఎంపీ శ్రీకారం -మిగతా2లో..

### రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్‌కు

## బాలబాలికల జట్లకు ఎంపిక



బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** బుధవారం మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మైదానంలో తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ యూత్ అండర్ 16 బాలబాలికల జట్లకు ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్ అడ్వకేట్, మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అహ్మద్ జాకీర్, నసూరుల్లా హైదర్, మనోహర్‌రెడ్డి, హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం వల్ల జిల్లాలో ఉన్న నూతన క్రీడాకారులను మంచి ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రీయ సాయి గట్టుకు ఎంపికైన క్రీడాకారులు క్రమశిక్షణతో విజేతలుగాని ఇవ్వాలని సూచించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంగం కార్యదర్శి మాట్లాడుతూ ఈ ఎంపికలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది బాలబాలికలు హాజరైనట్లు పేర్కొన్నారు. తెలంగాణ జట్టుకు 25 మంది బాలురు 20 మంది బాలికలను ప్రాబబుల్స్‌కి ఎంపికలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించి క్రీడలు ఎంపిక చేసి ఏప్రిల్ 9వ తేదీ నుండి 16 వ తేదీ వరకు జరిగే 40వ జాతీయస్థాయి యూత్ అండర్ 16 బాలబాలికల ఛాంపియన్షిప్ కోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్‌జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం చైర్మన్ మీరు అర్షద్ అలీ, మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం సభ్యులు కె.శుభాన్ జి, మీర్ ఖలేదు అలీ, మహమ్మద్ ఇలియాస్, గోపాలకృష్ణ, ఫరూక్ మమకరం, తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ సర్టిఫికెట్ల సూత్ర దారి

## బాలకృష్ణ అరెస్టు : డిఎస్పీ మొగులయ్య



నకిలీ సర్టిఫికెట్ల సూత్ర దారి వివరాలు తెలుపుతున్న డిఎస్పీ

**గద్వాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** నకిలీ సర్టిఫికెట్ల సూత్రధారి మిర్యాలగూడకు చెందిన మాజీ ప్రిన్సిపాల్ బాలకృష్ణ ను బుధవారం గద్వాల డిఎస్పి వై మొగులయ్య అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇంకా నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం విచారణ చేస్తున్నామన్నారు. అతని నుంచి ఇంటర్మీడియట్, బిసిఏ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరాలు డిఎస్పీ వై మొగులయ్య వెల్లడించారు.

# టన్నెల్‌లో ప్రాణాలు..



- ఐదు రోజులైనా కానరాని కార్మికుల జాడ
- ఆశలు ఆవిరేనా..?
- తల్లడిస్తున్న కార్మికులు కుటుంబ సభ్యులు
- 140 మీటర్ల మేర బురద,మట్టి, తుక్కు
- బురదను తొలగించడమే సవాలుగా మారిన వైనం
- రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తాం : మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఐదు రోజులైనా ఎలాంటి సమాచారం అందకపోవడంతో సిబ్బంది కుటుంబ సభ్యులు తల్లడిల్లుతున్నారు. తమ వారు క్షేమంగా ఉన్నారా.. ఊపిరి ఆడుతుందా.. ఎప్పుడు బయటకు వస్తా రు.. ఏమీ తెలియక ఆందోళన చెందుతున్నారు. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ఇప్పటికి ఆరు సార్లు లోకోట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లగా గురువారం ఏడోసారి రె స్క్యూ బృందాలు లోపలికి వెళ్లను న్నాయి. 13.50కిలోమీటర్ తర్వాత టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) శకలాలు, మెషిన్ల తుక్కు, బురదను పెద్ద ఎత్తు పేరుకుపోవడంతో వాటిని తొలగించడం సవాలుగా మారింది. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా కార్మికుల జాడ తెలియకపోవడం పరిస్థితి భయానకంగా మారింది. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ, ర్యాట్ హోల్ మైనర్స్, హైడ్రా లాంటి 11సంస్థలు నిరంతరంగా శ్రమిస్తున్నా ఫలితం లేకపోవడంతో నిరాశే మిగులుతున్నది. సొరంగంలో ఆక్సిజన్ లెవల్స్ తక్కువగా ఉండడంతో రెస్క్యూ బృందాలో పాటు లోకో ట్రైన్‌లో ఆక్సిజన్ సిలిండర్లను సైతం పంపించారు. ఆరోసారి రెస్క్యూ బృందం ఎస్ఎల్బీసీ సొరంగం చివరి వరకు వెళ్లగలిగారు. అక్కడ పెద్ద మొత్తంలో బురద మట్టి పేరుకుపోవడంతో ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉన్నట్లు చెబుతున్నారు. 13.50కి.మీటరు వరకు ర్యాట్ హోల్ మైనర్స్ వెళ్లినా అక్కడ కార్మికులజాడ కానరకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. బురద,బండరాళ్లు,కంకర,యంత్రాల తుక్కు మధ్యలో కార్మికులు ఉండవచ్చని అంచనాకు వచ్చినట్లు తెలుస్తున్నది. శిథిలాల -మిగతా4లో..



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడి







సహాయ చర్యల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు




# సహాయక చర్యలు వేగవంతం

- అత్యధిక టెక్నాలజీ పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్న సహాయక బృందాలు
- నిరంతరం పనిచేస్తున్న రెస్క్యూ బృందాలు
- రెండు రోజులు రెస్క్యూ ఆపరేషన్
- మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి
- సహాయక చర్యలు పర్యవేక్షించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనిరుధ్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాదవశాత్తు చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ బృందం పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్ఎల్‌బిసి క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రులు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డితో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదంలో చిక్కుకున్న వారి ప్రాణాలను రక్షించేందుకు భారతదేశంలోని టన్నెల్ నిష్ణాతులందరినీ రప్పించడం జరిగిందన్నారు. వారి సేవలను వినియోగించుకొని సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దేశంలో ఉన్నఅత్యధిక సదుపాయాలు ఉపయోగించుకుని సహాయకచర్యలు చేపట్టినట్లు టన్నెల్‌లో చిక్కుకున్నవారి ప్రాణాలపై ఆశలు వదులుకోలేదని ప్రాణాలతో బయటకు తీసుకురావాలని ఆశతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు, టన్నెల్‌లోనీ ప్రమాద ప్రదేశంలో 15ఫీట్ల ఎత్తు 200మీటర్ల మేర బురద పేరుకుపోయి ఉండడంతో రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున సహాయక చర్యలు నెమ్మదించాలని తెలిపారు.టన్నెల్‌లో ఉన్న నీటిని భారీపంపులతో బయటికి పంపడం,బురదను తొలగించడం,ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లతో ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు, తెలిపారు. ప్రమాదం లోపల చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు నిరంతరం చర్యలు -మిగతా3లో..



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న మంత్రి ఉత్తమ్, చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

### నేను బిఆర్‌ఎస్ పార్టీలోనే ఉన్నా

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి?

**తాను బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే...**

**ఎఫ్ఐఆర్ కాఫీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ ఫిర్యాదు...**

**కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు నాపై దుష్ప్రచారం చేస్తున్నారు....**



సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, కానీ కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు, కార్యకర్తలు నాఫోటో ఫ్లెక్సీలలో వేసి నా ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిబ్రవరి 11 ఫిర్యాదు చేశారు. ఈ ఉత్తరం ఆలస్యంగా మహాశివ రాత్రి రోజున వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైనది. ఇవ్వడం జరిగింద తాను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే అని ఎఫ్ఐఆర్ కాఫీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ ఫిర్యాదు స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని, గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.? కొంతమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ ఫ్లెక్సీల్లో నా అనుమతి లేకుండా నా ఫొటోలు వేసి, నా పై దుష్ప్రచారం చేస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆరోపించారు. ఫిబ్రవరి 11న గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫిర్యాదు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచానని, అధికార కాంగ్రెస్ నాయకులు నా వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసేలా నా అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల్లో నా ఫొటోలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫిబ్రవరి 11న గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎఫ్,ఐ.ఆర్ కాపీ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ కావడం విశేషం. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నా లేక కాంగ్రెస్ పార్టీ నా అంటూ? ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశ్నిస్తున్న పోస్టు వైరల్‌గా మారాయి. గద్వాల ఎమ్మెల్యేగా గెలుపొందిన కొంత సమయంలోనే రాష్ట్రంలోని పలువురు ఎమ్మెల్యేలతో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో పాటు మరో 9మంది ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం -మిగతా3లో..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## ఘనంగా డికె.స్నిగ్ధారెడ్డి జన్మదిన వేడుకలు

**గద్వాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** డికె. స్నిగ్ధా రెడ్డి యూత్ అధర్వంలో ఆమె జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గద్వాల పట్టణం కేంద్రంలోని డికె. స్నిగ్ధా రెడ్డి యూత్ ఆధ్వర్యంలో అంధుల పాఠశాల లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్టింగ్ చేసి, విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు క్రిష్ణవేణి,బండలపద్మావతీ, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు, మిర్జాపురం వెంకటేశ్వరరెడ్డి,దేవాదాస్, బిజెవైఎం జిల్లా నాయకులు తరుణ్ ,లడ్డు రాజు దబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి ,తిమ్మన్న, రాజేందర్ శంకర్, ప్రదీప్, అసిఫ్ తదితరులు ఉన్నారు.


డికె.స్నిగ్ధరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న అంధ విద్యార్థులు

## శివ,పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పి సరిత

**గద్వాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మహాశివరాత్రిని పురస్కరించుకొని ధరూర్ మండలం పార్చర్ల గ్రామంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజక వర్గం ఇంచార్జి సరిత తిరుపతయ్యలు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు న్యాయవాది మధుసూదన్ బాబు, పటేల్ శ్రీనివాసులు, చిన్నపాడు ఆంజనేయులు, చింతరేవుల సురేష్, సీసాల వెంకట్రాంరెడ్డి, లత్తిపురం వెంకట్రాంరెడ్డి, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పారిచర్ల అంజి, సురేష్ జమ్మిచెడు, జమ్మిచెడు ఆనంద్, కొండపల్లి ఈశ్వర్, తిమ్మప్ప, ఆంజనేయులు, బాదేన్న, ఎద్దుల ఆంజనేయులు, లజ్జల సౌరన్న, నాయిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య

## వెల్టూర్‌లో కొనసాగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఎల్లమ్మ దేవాలయం ముందు భక్తులు అమ్మవారిని దేవాలయంలోకి పంపించి, బండారు చల్లుకొని అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నూతన వస్త్రాలు ధరించి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం సన్నిధిలో వడిబియ్యం పోసుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సాయంత్రం 4 గం.లకు భోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నరసయ్య, దుర్గయ్య, నిరంజన్, బాల్ చంద్రయ్య, లక్ష్మయ్య, గుద్దటి బాలరాజు, రాజమౌళి, ఉప్పరి బాలరాజ్, మల్లేష్, వెంకటేష్, శ్రీను, శ్రీశైలం, కాటంరవి తదితరులు పాల్గొన్నారు.


బండారు చల్లుకొని మొక్కులు తీర్చుకుంటున్న మాదిగ మేతర్లు

## ఘనంగా భక్త మార్కండేయ కళ్యాణం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** శ్రీ భక్త మార్కండేయ శివాలయం అచ్చంపేటలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కళ్యాణానికి ముందు సుప్రభాత సేవ, ప్రాతఃకాల పూజలు, అర్చనలు, సామూహిక అభిషేకాలు జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శివ పార్వతుల ఉత్సాహ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం వేద పండితులచే వేద మంత్రాల మధ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు సమయం లో చిన్నారి అక్షర కూచిపూడి నృత్య నాట్య ప్రదర్శన తో పాటు మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో కోలాటాల మధ్య ఊరేగింపు కొనసాగింది.మహిళలు వేసిన కోలాటాలు పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వనం పర్వతాలు,చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, కర్నాటి నారాయణ, వనం వేణు, గుజ్జరి నరసింహ,మాకం మల్లయ్య, దాసుపత్రి శకుంతల, వనం గీతలు పాల్గొన్నారు.


శివునికి జలాభిషేకం చేస్తున్న పద్మశాలి సోదరులు

## రామలింగేశ్వర స్వామి ఆలయానికి విరాళం

**పెబ్బేరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కొరకై మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రోజు పట్టణానికి చెందిన సాయిబాబా మాజీ బ్యాంకు ఉద్యోగి రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా 50 వేల రూపాయలు ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ గుడికి సహకరించిన దాతలకు రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఎల్లప్పుడూ వారికి మంచే జరగాలని కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, శివ భక్తులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ వారికి 50 వేల విరాళం అందజేస్తున్న సాయిబాబా

## ఆరేపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

**ఆత్మకూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన వివేకనంద సేవాసమితి ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటుచేశారు.గ్రామంలోని బస్టాండ్ కోడలిలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి చలి వేంద్రాన్ని వివేకానంద సేవా సమితి సభ్యులు నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మొదటిసారిగా ఆరేపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నటువంటి చలివేంద్రం కార్యక్రమం ద్వారా మండలంలోని వివిధ గ్రామాలు కూడా ఆదర్శంగా తీసుకొని వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చెందుకు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మూడు నెలల పాటు కొనసాగనున్న చలివేంద్రం ద్వారా ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఆరేపల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న వివేకానంద సేవా సమితి నాయకులు

### కురుమ యాదవుల ఇలవేల్పు

# కుమ్మెర గట్టుపై మల్లయ్య జాతర

**బిజినేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శివరాత్రి సమయంలో తెలంగాణలో జరిగే కురుమ యాదవుల జాతరలు ఇక్కడ పరమేశ్వరుడి యొక్క ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగే మల్లన్న జాతరకు విశిష్ట గుర్తింపు ఉంది. ఇక్కడ మల్లన్న స్వయంభువుగా వెలిశాడు. ఈ జాతరకు తాడూరు, తిమ్మాజీపేట, తెలకపల్లి, నాగర్ కర్నూల్, బిజినేపల్లి మండలాల ప్రజలతో పాటు, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. మహాశివరాత్రి మరుసటి రోజు నుండి మొదలు అయ్యే ఈ జాతర మొత్తం 3 రోజులు జరుగుతుంది. ఇక్కడ కురుమలే పూజారులు. ఈ జాతరకు శతాబ్దాల నాటి చరిత్ర ఉంది. ఓ పురాణ కథ కూడా ఉన్నది. కొండపైకి సాహసంతో చేరుకొని అక్కడ స్వయంభువుగా వెలసిన మల్లన్నను భక్తులు దర్శించుకుంటారు. ఇంత ప్రాముఖ్యం ఉన్న ఈ ఆలయాన్ని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని భక్తులు కోరుతున్నారు. .. బ్రహ్మోత్సవ కార్యక్రమాలు బుధవారం మహాశివ రాత్రి, గుట్టపైకి వెళ్ళుట శివునికి అభిషేకం, 28 గురువారం బండ్లు త్రిప్పుట, బోనాలు మరియు రాత్రికి యాదవులచే సాంస్కృతిక కార్యక్రమాలు మార్చ్ 01 శనివారం 11.00 గంటలకు బిందె సేవ,02 ఆదివారం శివపార్వతుల కళ్యాణోత్సవము,03 సోమవారం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటి చైర్మన్ తుకారాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి తెలిపారు. .. ఆలయ చరిత్రపూర్వం ఈ ప్రాంతంలో చాలా పెద్ద పట్టణంగా ఉన్న ఆధారాలు ఉన్నవి. అప్పట్లో కొంకణ దేశంలో కుమార నరపాలుడు ఉన్నాడు. ఆయన సోదరి శివ భక్తురాలై నేను శ్రీగిరి మల్లయ్యనే వివాహం చేసుకుంటానని ఇంటి నుండి బయలుదేరింది. అప్పుడు ఆమె వెంట అన్న కొంత బలగంతో బయల్దేరి వచ్చాడు. ఆ రాకుమారికి ఒక భ్రమరం అప్పుడు దారి చూపసాగింది. ఆమె ఆ భ్రమరం ఎటు వెళితే అటుగా ప్రయాణిస్తూ కొన్ని రోజులకు కుమ్మర గట్టుకు చేరింది. తుమ్మెద అక్కడ మూడు రోజులు ఉన్నది. ఆ మూడు రోజులు ఆమె అక్కడ గుహలో ధాన్య మగ్నురాలై ఉన్నది. నాలుగవ రోజు తుమ్మెద మళ్లీ బయలుదేరి శ్రీశైల మార్గం పట్టింది. రాకుమారి మళ్లీ దానిని అనుసరించింది. ఈ పర్యాయం తుమ్మెద సర్వేశ్వరం చేరి అక్కడ ఒక గుహలోకి వెళ్ళింది. అప్పుడు దాన్ని అనుసరించి రాకుమారి కూడా ఆ గుహలో ప్రవేశించింది. అప్పుడు ఆమె వెంట ఉన్న అన్న గుహ ముందు నిలిచి కొంతసేపు చెల్లెలి కొరకు నిరీక్షించి ఆమె ఎంతకు రాకపోగా చెల్లెల్ని కేక వేస్తూ దాని లోపలికి వెళ్లడం జరుగుతుంది. అప్పుడు అతనికి కొందరు మునులు ఎదురుపడి నీ చెల్లెలు ఇక్కడ కనిపించదు. నీవు శ్రీశైలం వెళ్ళు అక్కడ భ్రమరాంబ గుడిలో దర్శనమిస్తుందని చెప్పడం జరిగింది. అది విని అతడు వెనుతిరిగి శ్రీశైలం వెళ్లి భ్రమరాంబ ఆలయంలోనికి ప్రవేశించగా అప్పుడు అతనికి తన చెల్లెలు అక్కడ కనిపించి అన్నా నేను ఇక్కడ శివునిలో ఐక్యమైపోతున్నాను అని పలికి అంతర్ అంతర్ధానమై పోయింది.అది విని కుమార నరపాలుడు తిరిగివచ్చి తమ చెల్లెలు మూడు రోజులు నిష్ఠతో గడిపిన కుమ్మెర గట్టు కింద ఆమె స్మారకంగా ఒక పట్టణాన్ని స్థాపించినాడు. అది అతని పేర కుమార రాయని పట్టణమని పిలువబడుతూ దిన దిన ప్రవర్తమానమై మహా పట్టణమయింది. ఈ ప్రాంతంలో ఇప్పటికీ ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని స్థలాన్ని కుమార రాయని పట్టణం అని వాడడం పరిపాటి. దీన్నిబట్టి ఆనాడు అది ఎంత విశాలమైన పట్టణంగా ఊహించవచ్చు. ఇప్పుడు పట్టణం జాడలు కుమ్మెర గట్టు కింద కనిపిస్తాయి.


కుమ్మెర గట్టుపై భక్తుల సందడి


మల్లన్న స్వామికి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

## రామస్వామి గుట్టపై మారుమోగిన శివనామ స్మరణం

**మూసాపేట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్ర స్థానికి సమీపంలో రామస్వామి గుట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోమహాశివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఓం నమశ్శివాయ నమో రామలింగేశ్వరాయ అంటూ శివనామస్మరణతో రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రామలింగేశ్వర స్వామి అమ్మవారి ఫోటో తో ఉన్న క్యాలెండర్ దేవాలయ ప్రాంగణంలో భక్తులందరికీ ఇవ్వడం జరిగింది. ఈ క్యాలెండర్ ప్రదాత శ్రీ ముక్తా శ్రీశైలం శ్రీరామ ప్రింటర్స్ మహబూబ్‌నగర్ 500 క్యాలెండర్లు ముద్రణ వేసి ఆలయానికి వచ్చిన భక్తులకు ఇచ్చారు. వారికి వారి కుటుంబ సభ్యులకు మన రామలింగేశ్వర స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఆలయాల కమిటీ సభ్యులు క్యాలెండర్ దాతను సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు సమస్త భక్తాదులందరికి మహాశివరాత్రి పురస్కరించుకొని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అఖండ అభిషేక కార్యక్రమం జరిగింది. సమస్త భక్తాలందరూ ఇట్టి అభిషేకంలో పాల్గొని అలాగే రాత్రి 7 గం.లకు రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణమునందు ప్రత్యేక భజన బృందంతో భజన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. అలాగే లింగోద్భవ సమయ కాలంలో స్వామివారికి ప్రయాగరాజ్ కుంభమేళా గంగా యమునా సరస్వతి నదీ జలాలతో 108 లీటర్ల గోక్షీరంతో మహాన్యాస, పూర్వక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. సమస్త భక్తాదులందరూ ఇట్టి మహోత్తరమైన భజన కార్యక్రమం, అభిషేక కార్యక్రమంలో పాల్గొని పునీతులయ్యారని రామలింగేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించి ఏ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించినందుకు విరాళ దాతలకు శివ భక్తులకు గ్రామ ప్రజలకు అందరికీ రామలింగేశ్వర స్వామి కరుణ కృపా కటాక్షం ఎప్పుడు ఉండాలని రామలింగేశ్వర స్వామిని కమిటీ సభ్యులు కోరారు.


రామలింగేశ్వరస్వామి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఘనంగా మహా శివరాత్రి పర్వదినం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాలలో భక్తులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయం, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సామూహిక వ్రతాలు చేపట్టారు. భక్తులు వారి వారి ఇళ్లల్లో వేకువజామున స్నానాలాచరించి ఆలయాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపించారు. శివరాత్రి జాగరణలు చేపట్టారు. ఉప్పునుంతల, వెల్టూరు, పెనిమిళ్ళ, మామిళ్ళపల్లి, తిప్పాపూర్ గ్రామాల్లో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉప్పునుంతల ఆలయంలో దీపోత్సవం...** శ్రీ కేదారేశ్వర ఆలయ ప్రాంగణంలో మహిళలు దీపాలు వెలిగించేందుకు కొత్త పెద్ద జంగిరెడ్డి ఆర్థిక సహకారంతో ప్రత్యేకంగా తయారు చేసిన దీపాలు వెలిగించేందుకు ప్రత్యేకంగా స్టాండ్ తయారు చేయించి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించారు.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొత్త పెద్ద జంగి రెడ్డి చేసిన దీపోత్సవం కోసం తయారు చేయించిన ప్రత్యేకతను చూసి పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.


ఉప్పునుంతల ఆలయంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు


సూగూరు కాశి లింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

## కాశీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

**పెబ్బేరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో గల శ్రీ కాశీ రామ లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో లింగ అలంకరణ, హారతి కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళల భక్తులు ఉపవాస దీక్ష చేస్తున్న భక్తులు రాత్రిపూట భజన, లింగోద్భవ పూజ కార్యక్రమాలు చంద్రమౌళి శర్మ చేత నిర్వహించరు. పెబ్బేర్ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం అభిషేకం అలంకరణ ప్రత్యేక పూజలతో అన్నదాన కార్యక్రమం సాయంత్రం భజన ఊరేగింపుతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇలాగే వీరంపేట ఆంజనేయస్వామి ఆలయం, రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో, మహ శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ప్రతి ఒక్క దేవాలయంలో భక్త జన సందోహంతో దేవాలయాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమాలలో ఆయా దేవాలయాలకు సంబంధించిన ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, శివ భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## శివ నామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శివాలయం, ఆంజనేయ స్వామి, వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, వేంకటేశ్వర స్వామి దేవాలయంలో, కైలాస గుట్టపై ఉన్న శివాలయంలో ఉదయం నుంచి సుప్రభాతంతో భక్తులు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివయ్యకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడానికి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. సాయంత్రం ఝాన్సీ లక్ష్మిభాయి రోడ్డులోని శివాలయం వద్ద శివ పార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అదే విధంగా పలు శివాలయాల వద్ద స్వచ్ఛంద సంస్థలు వాసవి క్లబ్ తదితర సంస్థలు పండ్లు, ప్రసాదాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని కుర్మిద్ద, మార్చాల, జీడిపల్లి, గుండూరు తదితర గ్రామాలలో శివాలయల వద్ద ప్రత్యేక పూజలు నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రతి శివాలయంలో శివనామస్మరణతో మారుమోగాయి. ఓం నమఃశివాయ అంటు భక్తులు శివయ్య నామస్మరణ చేస్తూ అభిషేకాలు చేశారు. ఆయా దేవాలయాల వద్ద దేవాలయ చైర్మన్‌లు ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.


శివాలయం వద్ద భారులు తీరిన భక్తులు

## భక్తిశ్రద్ధలతో శివరాత్రి ఉత్సవాలు


శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మహా శివరాత్రి వేడుకలను అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. పరమశివుడిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు. భక్తిశ్రద్ధలతో రోజంతా శివనామస్మరణతో గడపడం, ప్రదోష వేళయందుశివున్ని అభిషేకించడంతో పాటు విశేషించి శివుడికి బిల్వార్చన, రుద్రాభిషేకం వంటివి ఉపవాసం ఉండి పూజలు చేశారు.

## గుంతలు పడ్డ రోడ్‌ను బాగు చేయండి

### బీజేపీ మండల నాయకులు రాజమోళి ముదిరాజ్



**కొత్తకోట,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం పామా పురం గ్రామం ఒక చెట్టు వాగు పైన గత బిఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మించి దాదాపు ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. కానీ బ్రిడ్జి రోడ్డు గుంతలమ యంతో కూరుకుపోయిందని దానిని బాగు చేయడం ఎవరి వల్ల సాధ్యం కావడం లేదని బీజేపీ మండల నాయకులు రాజమోళి ముదిరాజ్ మండిపడ్డారు. బుధవారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ రోడ్డుపైన నిరంతరం వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయని గుంతల మయం కావడంతో వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినక కూడా ఈ రోడ్డ నిర్మాణం పనులు జరగలేదని ఈ విషయంపై దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేశామని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తయి చాలా రోజులవుతుందని మట్టి రోడ్ పూర్తిగా ధ్వంసం అయిందని ఈ రోడ్ ను బాగు చేసి ప్రజలకు రాకపోకలకు సౌకర్యం కల్పించాలని బీజేపీ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




కుంకుమ అర్చనలో పాల్గొన్న న్యూమోతినగర్ వార్డు మహిళలు

మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూమోతినగర్ 35వ వార్డులోని శ్రీశ్రీశ్రీ కాశీవిశ్వనాథ అన్నపూర్ణ సమేత దేవాలయంలో బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త ప్రభాకర్ రుక్మిణి, అయ్యగారు వివి శర్మ, రాములుయాదవ్, వీరేష్, వెంకటస్వామి, సీకూరి యాదగిరి కమిటి సభ్యులు

# హరీష్‌రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

చుట్టారని అంతకన్నా ఈ నియోజకవర్గానికి ఏ విధంగా అభివృద్ధిని చేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమంలో అందరం పాల్గొంటూ విజయవంతం చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాదు అని ఆయన అన్నారు. గోపాల్‌పేట్ మార్కెట్ యార్డ్ విషయంలో మండల కేంద్రంలో పెడితే మండలం అభివృద్ధి చెందుతుందనే మార్కెట్ యార్డ్ పెట్టాలని సూచించానని, దానిని తప్పుగా చిత్రీకరిస్తూ అడ్డుకుంటున్నారని అప్పుడు ఆరోపణలు చేస్తున్నారని హెచ్చరించారు. పోలికపహాడ్ గ్రామ సర్పంచిగా సత్యశిలారెడ్డి పోటీ చేసే సమయంలో అభ్యర్థిగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారు. సుధాకర్ రెడ్డి లోక్‌నాథ్ రెడ్డి దగ్గర బంధువు కావున నేను లోక్‌నాథ్ రెడ్డి తో మాట్లాడి అతనిని విత్ డ్రా చేయించి ఏకగ్రీవం చేశామని వివరించారు. 2004 లో ఎమ్మెల్యేగా నేను ఉన్న సమయంలో గోపాల్‌పేట్ 16ఎంపీటీసీ స్థానాలలో 8 కాంగ్రెస్ 8 టిడిపి గెలిచాయని అప్పటి టిడిపి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే నాగం జనార్దన్ రెడ్డి హాల్లో కూర్చున్న నా ప్రత్యేక చొరవతో ప్రభావతి ని ఎంపీపీగా చేశామని ఆ కృతజ్ఞత మరిచి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఒక ఆడబిడ్డ ఆవేశంగా మాట్లాడటం తప్పు అని ఒక చెల్లెలుగా మానుకోవాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వాలు చేశామని సభ్యత్వ రుసుము నా సొంత డబ్బుతో చెల్లించాలని అన్నారు. రాజశేఖర్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తి భయపడకుండా 2001 లో 41 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ రాష్ట్రం కావాలని సోనియా గాంధీ గారికి వినతి పత్రం ఇచ్చానని అప్పటి తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమం మొదలైందని అన్నారు. కే రామచంద్ర మూర్తి సీనియర్ పాత్రికేయులు ఒకానొక సందర్భంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అత్యంతగా ఇష్టపడ్డ ఏకైక వ్యక్తి చిన్నారెడ్డి అని చెప్పేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి .కృష్ణ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్, సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండల్ వైస్ ఎంపీపీ సురేష్, సీనియర్ నాయకులు బాబా, నాగార్జున, పరుశరాములు, వెంకటేశ్వర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, గద్దం వినోద్, అంజిరెడ్డి చంద్రశేఖర్, సొప్పరి రమేష్, అబ్దుల్లా, విజయ్, నందిమల్ల రాము, ఇర్ఫాన్ ,వెంకటేష్, కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సహాయక చర్యలు వేగవంతం

**మొదటిపేజీ తరువాయి భాగం..**

తీసుకుంటున్నట్లు వివరించారు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయట పడేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఐదు రోజులుగా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతుందని, అన్ని వ్యవస్థలను ఇక్కడే కేంద్రకరింప చేసి పనిచేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ (మార్కోస్ టీం)బలగాలు కుడా రంగంలోకి దిగాయని ఆయన తెలిపారు. తద్వారా సానుకూలంగా పరిణామాలు మారవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రమాద ప్రదేశంలో నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ ను ఎస్పీని మంత్రి అభినందించారు.

## నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి?

**మొదటిపేజీ తరువాయి భాగం..**

అందరికి తెలిసిందే. ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల పై అనర్హత వేటుపడే ప్రమాదం ఉందని ప్రచారం జరుగుతుండడంతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాను పార్టీ మారలేదు అని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తమ ఫొటోలను ఉపయోగించి ఫ్లెక్సీలు వేశారని, అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ పోలీసులకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీలో కొనసాగుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వయంగా అధికార పార్టీ నేతలపై కేసు పెట్టడం ఏమిటని కాంగ్రెస్ పార్టీ మరో వర్గం నేతలు బాహాటంగా చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది ఇలా ఉండగా బీఆర్ఎస్ అధిష్టానం సైతం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తీరుపై మండిపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి నాకు తెలియకుండా నా ఫొటోలు వాడి ఫ్లెక్సీలలో వేశారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం హాస్యస్పదంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడుతుందని భయంతోనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో 9 మంది ఎమ్మెల్యే లు కొత్త నాటకానికి తెరలేపారని బీఆర్ఎస్ అధిష్టానం ఆరోపిస్తుంది. గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాను టిఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు ఫిర్యాదు చేయడంపై గద్వాల నియోజకవర్గంలో ఇదే అంశం ప్రధానంగా చర్చనీయంగా మారింది.

## భక్తి శ్రద్దలతో మహాశివరాత్రి వేడుకలు



శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

**మహ్మదాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కంచన్‌పల్లి, వెంకట్ రెడ్డి పల్లి, ముఖర్లబాద్, నంచర్ల, గాదిర్యాల్ తదితర గ్రామాలలో బుధవారం రోజు మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని శివాలయంలో ఉదయం నాలుగు గంటల నుండి గణపతి పూజ, శివుని అష్టోత్తరం, లింగాష్టకం, శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పూజారి ఆనంద్, కమ్మరి జనార్ధన్, కొనగంటిపల్లి శ్రీనివాసులు, మంగలి నరసింహులు, పుట్టి రాములు, కొమిరెడ్డిపల్లి రవికుమార్, వెంకటయ్య,పిట్ల దస్తయ్య, వకీల్ నర్సింలు గౌడ్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ పుట్టినరోజు సందర్భంగా చెక్కుల పంపిణీ



విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

**మహ్మదాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని దేశయపల్లి ఎక్స్ రోడ్ లో బుధవారం నాడు బీజేపి మండల అధ్యక్షుడు మూస నరసింహ, విజయ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో పేద విద్యార్థులకు జెకేఎంఆర్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ. 2500 చెక్కులు పంపిణీ చేయడం వల్ల పేద విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి పోటీ పరీక్షల్లో తమ ప్రతిభ కనబర్చి మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షులు మూస నరసింహ. విజయ్ కుమార్ రెడ్డి. జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణ. మండల ప్రధాన కార్యదర్శి కాశీ నాథ్, నరహరి రెడ్డి, రాజు, ఎముక రవి,గిరిజనమోర్చ సంతోష్, మల్కాయా కిసాన్ మోర్చ వెంకటయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు రాజు, కేశవులు, బద్రు, భీమయ్య, శీను,నర్సింలు, మైబు తదితరులు పాల్గొన్నారు.

## భౌరపూర్ జాతరలో అపశృతి

**- చెరువులో స్నానం చేస్తుండగా వ్యక్తి మృతి**

**- వెలికి తీసిన పోలీసు, అగ్ని మాపక సిబ్బంది**

**లింగాల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**నాగర్ కర్నూల్ లింగాల మండల పరిధిలోని భౌరాపూర్ చెంచుల జాతర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేళ అపశృతి చోటు చేటుసుకుంది. భౌరాపూర్ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం ప్రక్కల ఉన్న చెరువులో స్నానం చేసేందుకు వెళ్లిన భక్తుడు పైనుంచి చెరువులోకి దూకడంతో లోతుగా ఉండి బురద ఉండడంతో బిల్లకల్లు గ్రామానికి చెందిన వాళ్వాయి కృష్ణయ్య (30) అక్కడికక్కడే మృతి చెందాడు. భౌరాపూర్ జాతర బ్రహ్మోత్సవాలను తిలకించడానికి అందరి భక్తులగా మంగళవారం రాత్రి భౌరాపూర్ చేరుకున్నారు. బుధవారం ఉదయం స్నానం చేసేందుకు చెరువులోకి వెళ్లి పైనుంచి దూకడంతో నీటిలో బురద మట్టి ఉండడంతోఅతను అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు వెంటనే మృతదేహాన్ని అంబులెన్స్ లోఅచ్చంపేటకు తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు లింగాల ఎస్సై ఏ నాగరాజు యాదవ్ తెలిపారు. భార్య రేవతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతుని ముగ్గురు మగ కుమారులు,ఒక కుమార్తె కలదు.

# మార్మోగిన శివనామస్మరణ

- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- విద్యుత్ దీపాల కాంతుల్లో ప్రధాన ఆలయాలు
- మంత్రి కోమటిరెడ్డితో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జడ్చర్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాల వద్ద సందడి నెలకొన్నది. మహా శివరాత్రి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయాలకు బారులుదీరారు. స్వామివారికి రుద్రాభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకున్నారు. పలు ఆలయాలను విద్యుత్ దీపాలంకరణలతో అందంగా సిద్ధం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్ జోగులాంబ, ఉమామహేశ్వరం, భౌరాపురం, మల్లెల తీర్థం, లొద్ది మల్లయ్య క్షేత్రం, సలేశ్వరం, సోమశిల, నందివడ్డేమాన్, నదీఅగ్రహారం, కమ్మెర, కందూర్, బుద్ధారం, వీరన్నపేట, రాయికల్, మీనాంబురం మొదలైన ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**శ్రీశైల సన్నిధిలో..**

శ్రీశైల క్షేత్రంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈమేరకు వారికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి వారిని సత్కరించారు. శ్రీశైల మల్లన్న ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారు ప్రాణాలతో బయటపడాలని స్వామిని వేడుకున్నారు.

**పజలపై ఈశ్వరుడి కటాక్షం ఉండాలి**

**– మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**

పట్టణ ప్రజలపై ఆ సర్వశక్తివంతుడైన ఈశ్వరుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ వేడుకున్నారు. మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని పురాతన శైవక్షేత్రాలను ఆయన దర్శించుకున్నారు. ఎల్లవేళలా ఆ పరమేశ్వరుని



పూజలు నిర్వహిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

చల్లని చూపు మనందరిపై ఉండాలని ప్రార్థించారు. "పట్టణంలోని పలు శైవ క్షేత్రాలు".. వీరన్న పేట పెద్ద శివాలయం, బీకే రెడ్డి కాలనీ శివాలయం, కలెక్టర్ బంగ్ల మోనేశ్వర దేవాలయాల్లో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అంజయ్య, ప్రశాంత్, రఘు, గోటూరు రాజు, అఖిల్ రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**శివపార్వతులు కళ్యాణోత్సవం..**

బాదేపల్లి పట్టణంలో బుధవారం పాతబజార్ శివాలయంలో శివరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి శివుడికి అభిషేకం అమ్మవారికి అర్చన రుద్రాభిషేకం హనుమంతుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శివపార్వతుల కల్యాణోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భార్గవ్ శర్మ, కిరణ్ శర్మ, రమేష్ శర్మ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోనెల రాధాకృష్ణ, సంగీతం మాస్టర్ నరసింహులు గౌడ్, ప్రభాకర్, భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యానగర్ కాలనీలో శివరాత్రి వేడుకల్లో భాగంగా సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.

**మీనాంబురంలో..**

మహాశివరాత్రి సందర్భంగా మీనాంబరంలోని పరుషవేదిశ్వర శివలంయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు బారులుదీరారు. స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీశైల మల్లన్న సన్నిధిలో మంత్రితో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



శ్రీశైల మల్లన్న సన్నిధిలో మంత్రితో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్




స్వామివారి సేవలో పాల్గొన్న భక్తులు ..



శివాలయంలో ..



మీనాంబురంలో పూజలు నిర్వహిస్తున్న కోడ్గల్ యాదయ్య

## ఉప్పునుంతల ఆలయంలో దీపోత్సవం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో బుధవారం రాత్రి ఘనంగా దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని దీపారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలతోపాటు గ్రామస్తులు కొత్త పెద్ద జంగి రెడ్డి, కొత్త చిన్న జంగి రెడ్డి, పాపిశెట్టి కుమారస్వామి, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల ఆలయంలో దీపోత్సవం కార్యక్రమం ప్రారంభిస్తున్న కొత్త పెద్దజంగి రెడ్డి

## రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న జిల్లా ఎస్పి

**అడ్డాకుల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన అడ్డాకుల మండల పరిధిలోని కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామిని బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి శివరాత్రి పర్వదినం సందర్భంగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈవో రాజేశ్వర్ శర్మ, చైర్మన్ రవీందర్ శర్మ, ఆలయ పూజారులు, రామలింగ శర్మ, సందీప్ శర్మ, శివ శర్మ, సాయి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ



ఆలయంలో ఎస్పీ జానకి

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**శివరాత్రిపర్వదినం సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు సభ్యుడు తూడి మేఘారెడ్డి బుధవారం అడ్డాకల్ మండలం కందూరు గ్రామం లో గల స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రత్యేకత ఉందని, రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్ప వృక్షాలు మరెక్కడా లేవని ఆయన అన్నారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## ఉమామహేశ్వరుని సేవలో ఎమ్మెల్యే దంపతులు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ,అనురాధ**

**అచ్చంపేట,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఉమా మహేశ్వర ఆలయాన్ని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డా॥ చిక్కుడు వంశీకృష్ణ, ఆయన సతీమణి డా.అనురాధ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు వీరయ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ఆలయంలోని పార్వతీ పరమేశ్వరులకు కుంకుమార్చన, అభిషేక పూజలు నిర్వహించారు. వినాయకుడు, మహిషాసుర మర్ధిని, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులను ఆలయ ధర్మకర్త చైర్మన్ భీరం మాధవరెడ్డి మర్యాధక పూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు, చైర్మన్

# బీసీ సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం

**రాష్ట్ర కమిషనర్‌కు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న చర్యలు మాత్రం లేవు : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు)**

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : వనపర్తి వైద్య కళాశాల హాస్టల్ అద్దె నిధుల దుర్వినియోగంపై పూర్తి ఆధారాలతో వనపర్తి జిల్లా కలెక్టర్ పై, బీసీ వెల్ఫేర్ కమీషర్ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీ ఫిర్యాదు చేయనున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి అవినీతి అక్రమలపై రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న చర్యలు మాత్రం లేవు, విచారణ కు వచ్చినా రాష్ట్ర అధికారి జిల్లా అవినీతి అధికారితో ములకత్ అయినట్లు ఆయన ఆరోపించారు. విచారణ రిపోర్టు బయట పెట్టకుండా ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై మాకు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు. వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినుల వసతి కోసం కేటాయించిన అద్దె నిధులను అధికారులు దుర్వినియోగం చేశారని పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ఆరోపించారు. 13 లక్షల 780 రూపాయలు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా, ఈ నిధులను చట్టవిరుద్ధంగా వేరే స్వప్రయోజనాలకు మళ్లించారని ఆయన




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కుమార్

ఆరోపించారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నిధుల దుర్వినియోగంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016లో జారీ చేసిన ఆర్‌సి నెంబర్ బిసి1/1134/92, 27092016 ఉత్తర్వులను సైతం అధికారులు తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లేక విలవిలలాడుతుంటే జిల్లాలో ఉండే జిల్లా బీసీ సంక్షేమ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళు కళకళలాడుతున్నారని ప్రజాస్వామ్య పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొండ నాగుల్లో జరిగిన అక్రమాలపై ఏసీబీ కేసు నమోదు చేశారు కానీ కొంతమంది అవినీతి రాష్ట్రస్థాయి అధికారుల వల్ల బీసీ సంక్షేమ అధికారిగా బీరం సుబ్బారెడ్డి అక్రమంగా జిల్లా పదవి పొందాలని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నుంచి ఒక్కొక్కరి దగ్గర 50 వేల రూపాయలు లంచం తీసుకొని నియమించినట్టు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు సేవలు అందించే ఉద్యోగులను తన సొంత ఇంట్లో పని మనిషిగా కార్ డ్రైవర్ గా మరొకరిని నియమించుకొని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టాడని ఆయన ఆరోపించారు. అదేవిధంగా బీసీ కార్పొరేషన్ నిధులు వడ్డీ డబ్బులు 25 లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు ఆయన తెలిపారు. వసతి గృహ భవనాన్ని మెడికల్ కాలేజ్ హాస్టల్ కు ఇవ్వడం జరిగిందని ఆ యొక్క కిరాయి డబ్బులు లక్షల రూపాయలు సొంత ఇంటి వ్యవహారంలో వ్యవహరించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. ఆధారాలతో సహా రాష్ట్ర కమిషనర్ ఫిర్యాదు చేస్తే కమిషనర్ గాని జిల్లాలో కలెక్టర్ గాని సస్పెండ్ చేయకుండా ఆయనను కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీ ఫిర్యాదు చేసి రాష్ట్ర వ్యాపిత ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు కార్యదర్శి సాయికృష్ణ, రాకేష్, ప్రవీణ్, బీచుపల్లి, రవీందర్, వేణుగోపాల్, రాజారెడ్డి, చరణ్ తేజ, గణేష్, శ్రీనివాస్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# టన్నెల్‌లో ప్రాణాలు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కింద నలిగిపోయినట్టుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రమాద స్థలంలో 140మీటర్ల మేర శిథిలాలు పేరుకుపోయినట్లు రెస్క్యూ బృందాలు చెబుతున్నాయి. నేడు ఏడో ప్రయత్నంగా వెళ్లి బండరాళ్లు, తుక్కు



సహాయ చర్యల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు

తొలగించాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఎన్డీఆర్‌ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్ల బృందాలతోనే తవ్వకాలు జరపుతున్నారు. ర్యాట్ హోల్ మైనర్స్ 14మంది టీం ఇన్‌చార్జి ఫెరోజ్ మాట్లాడుతూ ఆపరేషన్ అతి క్లిష్టంగా ఉందని వెల్లడించారు. ఎస్‌ఆర్‌ఎస్‌పే నిపుణులు, మరో జీఎస్ఐ బృందం రంగంలో దిగనున్నట్లు మంత్రులు చెప్పారు. సొరంగం కూలిన ఘటనపై ఎన్డీఎస్‌ఏ దక్షిణాది విభాగం నివేదిక కోరింది. ఇదిలా ఉండగా సొరంగం ప్రమాదం జరిగి ఐదు రోజులు గడిచినా అధికారులు ఏమీ చెప్పక, ఎలా ఉన్నారో.. తెలియక తమవారి క్షేమ సమాచారం కోసం కుటుంబసభ్యుల తల్లడితున్నారు. బురద మొత్తం ఒక్కసారిగా తీసే ప్రయత్నం చేసినా తిరిగి ఒక్కసారిగా కూలే ప్రమాదం ఉంటుందని అందుకే అలాంటి చర్యలకు పూనుకోవడం లేదని నిపుణులు చెబుతున్నారు. గురువారం ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**13.50కి.మీ.వరకు చేరుకున్న బృందం..**

ఎస్ఎల్‌బీసీ సొరంగం-1 మొత్తం పొడవు 43.93కిలోమీటర్లు. అందులో ఇప్పటికే మరో వైపు వెనుక భాగం నుంచి 20.43కిలోమీటర్ల తవ్వకం పూర్తయింది. మొదటి భాగం నుంచి 13.93కి.మీ. వరకు తవ్వకం పనులు పూర్తయ్యాయి. అటు నుంచి మధ్యలో సుమారు 9.55కి.మీ.



సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడి

ఇంకా తవ్వాల్సి ఉన్నది. 14కి.మీ.వద్ద ప్రమాదం జరిగి పెచ్చులూడిపడడంతో అప్పటికు పనుల్లో ఉన్న 52మందిలో 46మంది క్షేమంగా బయటపడగా 8మంది టన్నెల్‌లోనే చిక్కుకున్నారు. టన్నెల్‌లోకి 13.50కి.మీ. వరకు లోకో రైలు వెళ్లేందుకు అనుకూలంగా మార్గం ఉన్నది. అయితే మొత్తం ఎన్‌డీఆర్‌ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు కలిపి బుధవారం 35మంది లోకో రైలులో లోపలికి వెళ్లగా 13.50కిలోమీటరు అనంతరం కేవలం 11మంది ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. సుమారు 200మీటర్ల వరకు పెద్ద ఎత్తు బురద కూరుకుపోవడంతో ముందుకు వెళ్లేందుకు సాధ్యపడలేదని సిబ్బంది చెబుతున్నారు.

## మహిళ దారుణ హత్య

**భూత్పూర్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** భూత్పూర్ మునిరంగస్వామి గుడి వెనక మహిళను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి చంపిన సంఘటన బుధవారం భూత్పూర్ లో చోటు చేసుకుంది. భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం కొత్త మొల్గరకు చెందిన తేనెగల్ల రంగమ్మ(50)ను బుధవారం తెల్లవారుజామున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్ళతో తలపై కొట్టి చంపారు. మృతురాలి భర్త తేనెగల్ల సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## శివనామ స్మరణలతో మార్మోగిన శివాలయాలు

**భూత్పూర్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్బంగా శివాలయాలు బుధవారం శివనామ స్మరణలతో మార్మోగాయి. ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర ఉన్న భూత్పూర్ శ్రీ రామలింగేశ్వ రాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ భక్తులతో ఎలాంటి అసౌకర్యం కల్గకుండా తగిన చర్యలు చేపట్టారు. తెల్లవారుజాము నుంచి భక్తులు శ్రీ రామలింగేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు



భూత్పూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రిటైర్డ్ తహసీల్దార్ చెన్న కిష్టన్న,మాజీ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్

నిర్వహించారు. భూత్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూరు బస్వరాజ్ గౌడ్, రిటైర్డ్ తహసీల్దార్ చెన్న కిష్టన్న తన కుటుంబ సమేతం గా వచ్చి శ్రీ రామలింగేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ ట్రస్టీ సత్తూరు అశోక్ గౌడ్ దర్శనానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.





దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడిన భక్తులు

# భక్తిశ్రద్ధలతో శివరాత్రి ఉత్సవాలు

**మల్లప్ప గుట్టపై జరిగిన ఉత్సవాలకు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్**

**స్పీకర్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆలయాలు భక్తులతో సందడి నెలకొంది.. బుధవారం శివనామ స్మరణతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. తలకొండపల్లి మండలం మల్లప్ప గుట్టపై జరిగిన శివరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌లకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మల్లప్ప గుట్టపై జరిగిన బ్రహ్మోత్సవాలకు కళ్యాణ మహోత్సవాల కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివలింగాభిషేకాలు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలు



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన అలవాటు చేసుకోవాలని భగవంతుని అనుగ్రహంతోనే ఏదైనా సాధించవచ్చు అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శివపార్వతుల కళ్యాణోత్సవంలో స్పీకర్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు

# వీరబ్రహ్మేంద్రస్వామి గోవింద మాంబ కళ్యాణ వేడుకలు

**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబల కళ్యాణ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజ



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

లు నిర్వహించిన వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జియగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్యయాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్‌లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. కళ్యాణ వేడుకలు తిలకించేందుకు గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మన్మయ సంఘం అధ్యక్షులు కృష్ణయ్యాచారి , నిర్వాహకులు పద్మమ్మ రాజయ్య, ఉప్ప ఆంజనేయులు, విజేందర్‌రెడ్డి, రామాచారి, పాండు చారి, శ్రీనివాసచారి, పురుషోత్తమచారి, సత్యనారాయణ చారి, వెంకటాచారి, నారోజు శ్రీనివాసచారి, కృష్ణమాచారి, ప్రసాద్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన గుండాల బ్రహ్మోత్సవాలు

**- ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే,టాస్క్ సిఓఓ.**

**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని పుణ్యస్థానాలు ఆచరించి అంబ రామలింగేశ్వర స్వామి దర్శనాలు చేసుకున్నారు. ఈ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు వేరువేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక అభిషేకాలు, యాజ్ఞాలలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న పలువురు నాయకులు

లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 50 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు.

అన్నదానం ఏర్పాటు.. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జియగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్, ముండలి మహేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్ స్థానిక నాయకులతో కలిసి అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. బ్రహ్మోత్సవాలు 15 రోజులపాటు అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, నరేష్ యాదవ్ తదితరులున్నారు.

# గుండాల అంబ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో అపశృతి

**గుండాల కోనేరులో నీట మునిగిన జెపి నగర్ గురుకుల విద్యార్థి... వెలికి తీసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న దేవాదాయ, పోలీసు, అగ్నిమాపక, అధికారులు..**

**దేవాదాయ, పాలకమండలి భద్రత వైఫల్యం తోనే ప్రమాదం చోటు చేసుకుందని భక్తుల ఆరోపణ ..**

**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం మున్ననూర్ గ్రామానికి చెందిన పెరుమల్ల ఒమేష్ (17) అనే విద్యార్థి గుండాల కోనేరులో స్నానం చేసేందుకు వెళ్ళి గల్లంతైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.



విద్యార్థి ఒమేష్ ( ఫైల్)

వివరాల్లోకి వెళ్తే.. ఒమేశ్ కల్వకుర్తి మండలం జెపినగర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు వసతి గృహ స్నేహితులు నలుగురితో కలసి గుండాలకు వచ్చి ఒమేష్, ఆనంద్, సందిప్‌లతో కలిసి కోనేరులో స్నానం చేసేందుకు వెళ్ళారు. కోనేరులో ఒమేష్, సందీప్‌లు ఒక్కరిగా నీటిలో మునిగిపోతుండగా సమీపంలో ఉన్న ఓ భక్తుడు సందీప్‌ను చేయి పట్టి బయటకు తీయగా, ఒమేశ్ అప్పటికే నీటిలో మునిగిపోయినట్లు వారు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, దేవాదాయ



గాలింపు చర్యలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

శాఖ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేసి సహాయక చర్యలు చేపట్టారు. కోనేరు నీటిలో ఎంతవెతికిన ఒమేశ్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో కోనేరులో నోటిని తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేసి రాత్రి వరకు నీటిని తొడుతూ ఏకధాటిగా తోడేస్తున్నారు.

**దేవాదాయ, పాలకమండలి భద్రత వైఫల్యంతోనే ప్రమాదం చోటు చేసుకుందని భక్తుల ఆరోపణ..**

మరో దక్షణ కాశీగా పేరు ప్రసిద్ధి గాంచిన గుండాల అంబ రామలింగేశ్వర స్వామి కోనేరులో పవిత్ర స్నానం ఆచరిస్తే కాశీలో స్నానం చేసిన పుణ్యఫలం దక్కుతుందని ఇక్కడి భక్తుల నమ్మకం. ప్రతి సంవత్సరం శివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల నిర్వహిస్తుంటారు. తూతూ మాత్రంగా దేవాదాయ శాఖ అధికారులు, పాలకమండలి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేస్తున్నారని భక్తులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం భక్తుల రద్దీ పెరుగుతున్న దేవాదాయ శాఖ అధికారులు జాతర ఏర్పాట్లలో నిర్లక్ష్యంగా వివరించడం వల్లనే భద్రతా వైఫల్యం కారణంగా కోనేరులో నీట మునిగి విద్యార్థి గల్లంతయ్యే పరిస్థితి దాపురించిందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా కోనేరును శుద్ధి చేయాల్సిన అవసరం ఉంది. శుద్ధి చేయకపోవడం, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, అక్కడ భద్రతా సిబ్బంది లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని పలువురు మండల వాసుల ఆరోపిస్తున్నారు. భద్రతా సిబ్బంది ఉన్నట్లయితే వారు బెదరించేవారని, చివరికి హెచ్చరిక బోర్డులు ఉన్న ఆ విద్యార్థులు ఈత రాకుండా కోనేరులోకి వెళ్లే సాహసం చేయకపోయేవారని పలువురు పేర్కొంటున్నారు. పండగ పూట ఓ కుటుంబంలో విషాదం నింపడానికి ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికార యంత్రాంగం, పాలకమండలి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దృష్టి సారించి మరోసారి ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా నాకు చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు సూచిస్తున్నారు.

**సహాయక చర్యలు పరిశీలించిన ఎమ్మెల్యే..**

కోనేరులో గల్లంతైన విద్యార్థి ఒమేష్ కోసం గాలింపు చర్యలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించి గల్లంతైన విద్యార్థి ఆచూకీ కోసం అన్ని ఏర్పాట్లు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు కోనేరులో చేపడుతున్న సహాయక చర్యలను పరిశీలించారు. అలాగే వారి వెంట వెల్దండ మాజీ యెన్నం సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల జంగయ్యయాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ సందీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ అరుణ్ నాయకులు సంఘటన స్థలంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించడంతోపాటు వారికి అవసరమైన ఏర్పాట్లను చేశారు.



శివలింగాన్ని అభిషేకిస్తున్న భక్తులు

# మారు మ్రోగిన శివనామ స్మరణ

## శైవాలయాలలో భక్తుల సందడి

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని స్థానిక శివాలయాలలో భక్తుల శివనామ స్మరణతో మారు మ్రోగాయి. చిన్న వడ్డేమాన్ సమీపంలోని స్వయంభుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఉదయం నుంచి వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. పరమశివుడు అభిషేక ప్రియుడు అందుకే భక్తులు శివలింగానికి అభిషేకం నిర్వహిస్తే సకల పాపాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహా రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శ్రీరామలింగేశ్వరస్వామిని



శ్రీ రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు

దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఆయా గ్రామాల్లోని స్థానిక శివాలయాలలో రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. రాత్రికి మహాశివుడు లింగోద్భవకాలంలో శివలింగానికి అభిషేకం పూజలు







నిర్వహించేందుకు భక్తులు పోటెత్తారు. మహాశివ రాత్రి పర్వదినాన ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రాత్రికి జాగరణ చేపట్టి గురువారం తీపి వంటలతో ఇష్టదైవాలకు నైవేద్యం సమర్పించి ఉపవాస దీక్షలను విరమిస్తారు. స్థానిక శివాలయాలలో శివ భక్తి కీర్తనలతో గ్రామాలు భక్తి భావంతో నిండిపోయాయి.

